ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 3-1-1971

(గతవారం తరువాయి)

2 రంగం

(రంగాలంకరణకొద్దిమార్పులతో అంతా మొదటి రంగం మాస్తరుగా సే-ఒక్కటే మార్పు ముఖ్యంగా ఉండాలి. కాలెండరు 1971 సంవత్సరాంది ఉండాలి-తెరవెనుకనుంచి "కొన్ని సంవత్సరాలైన తర్వాత" అని కూడా చెప్పించాలి-తరువాత రంగం ప్రారంభం అవుతుంది)

(శ్రీలక్ష్మి అప్పుడే మోతీమహల్‌లో నాటకంవేసి తిరిగి ఇంటికివచ్చింది-సోఫాలో కూర్చొని సేదతీర్చుకుంటూ ఉంటుంది. ప్రవేశం మంగపతిరావు)

మంగపతి.- కంగ్రాట్యులేషన్సు

శ్రీలక్ష్మి! నీ నటన మార్వలెస్-

శ్రీ లక్ష్మి:- నాటకం పూర్తయి రెండు గంటలవులే ఇప్పుడా మీ అభినందనాలు-

మంగపతి.- ఎప్పుడో ఒకప్పుడు బుకాయి లేకుండా ముట్టచెప్పాగా-అసలు నాటకం కాగానే గ్రీన్‌రూములోకివచ్చాకాని, శ్రీధరంగారూ నువ్వూ ఏదో మాట్లాడుకుంటున్నారు-నేను రావచ్చునో-లేదో-అని

శ్రీలక్ష్మి:- తమా షాగా మాట్లాడుతున్నారే!-మీవంటివారు రావటానికి అభ్యంతరం ఏముంటుంది చెప్పండి. నాటకం కాగానే బాకు ఎక్స్‌ప్రెస్‌లో పుచ్చదాను పోతాటిన్నారు-అక్కడ ఏవో ప్రోగ్రాములు ఏరేంజిచెయ్యాలిట-వాటి విషయమే మాట్లాడుతున్నాం.

మంగ:- అలాగా! (కొంచెంఆగి) బరతికగా ఉన్నావేమో!

శ్రీలక్ష్మి - నాటకాలువేసేవాళ్ళకి ఇది మామూలేగా!-ఈ మధ్య రెండు రోజులు మీరు కన్పించకపోతే-

మంగ:- ఏమనిపించింది నీకు?

శ్రీలక్ష్మి:- మీరు ఏదో కొత్త నాటకం మొదలుపెట్టారేమోనని-

మంగ:- ఊ-ఊహాశక్తి కూడా నీకు బాగుపడింది!

శ్రీలక్ష్మి:- మీ పరిచయభాగ్యంవల్లనే!

మంగపతి:- (నవ్వాడు)

శ్రీలక్ష్మి:- అబ్బ! మీరుమాకేసి కొత్త నాటకం పేరుచెప్పండి- (మంగపతి దగ్గరగా వస్తుంది)

మంగపతి:- నాటకం పూర్తిచేశాను-(శెదర్‌బాగ్‌లోనుంచి ఒక పుస్తకంతీసి శ్రీలక్ష్మికి ఇచ్చి) నన్ను చంపక విజేలా అన్నీ దీంట్లోచూడు-

శ్రీలక్ష్మి:- (చదువుతూ) "ఉదయ కిరణాలు" రచన మంగపతి బి. ఎ.

మంగపతి:- శ్రీధరంగారు ఉన్నారేమో, ఇది వారికి సమర్పించి వెళదామనుకున్నాను-అనాటకం ఇలాతే-ఆ గోడవలో పడితే-

శ్రీలక్ష్మి- (నవ్వి) నాంట్లోనే నాకానందం ఉందండి.

మంగపతి:- (నవ్వి) మీ గురువుగారి ఆటోగ్రాముద్రవడందే ఈ నాటకాన్ని గురించి వివరాలు మనం మాట్లాడుకూడదు (నాటకం తీసుకుంటాడు)

శ్రీలక్ష్మి:- అబ్బ! పొండి-ఏం చెప్పుకాలు.

మంగ:- (నవ్వి) అలా అని నువ్వు పూర్వం అనలేదా?- అలాంటి గురుభక్తి నీలో ఎప్పటికీ ఉండాలనే నాఅభిప్రాయం నిజంగా నువ్వు వారికి చాలా ఋణపడి ఉన్నావు. శ్రీధరంగారు నీ నటనలో ఇంత గొప్ప స్థాయి ఎలా తీసుకురాగలిగారో నాకే ఆశ్చర్యంగాఉంది. నామటుకు నేను శ్రీధరంగారిని ఒకరన విచ్చివానిగా జమకట్టిన రోజులున్నాయి. వారు నిన్ను ఈ కళా సంస్థకు తీసుకొచ్చి మొదట్లో నేర్పు రాసిన "జ్యోతి" అనే నాటకంలో పరిచయం చేసారు. ఇది కొన్ని సంవత్సరాల క్రిందటి విషయం. నీకు జ్ఞాపకముందో లేదో-అప్పటి నీ భాషా సంస్కారానికి, ఇప్పటి భాషా సంస్కారానికి సంబంధం లేదు. అప్పటి నీ పరిస్థితిని చూసి, నేను లోపల కొంత నిరుత్సాహం పొందాను శ్రీధరంగారు నీ కోసం వ్యర్థ ప్రయత్నం చేస్తున్నారేమోనని. కానివారు ఈ నాటక కళారంగంలో ఎదురు ఈత ఈదారు. వారి కృషి ఫలించింది.

శ్రీ లక్ష్మి.- అవునండీ! అప్పటి సంగతులు తలుచుకుంటే నాకిప్పుడుకూడా కళ్లు జలదరిస్తోంది. నేను ఈకళా సంస్థకు వచ్చిన మొదటి రోజుల్లో సామాన్య ప్రజానీకం మాట అంటుంచండి. సాటి కళాకారులే నన్నెంత హీనంగా చూసారో-ఎలాంటి నీచపు మాటలు మాట్లాడారో మీకు తెలుసు- ఇంత కంటే వీధుల్లో నాట్యంచేసుకొని అడుక్కోవటమే బాగుండనిపించింది- ఆ రోజు శ్రీధర్‌గారన్న మాటలు నా కింకా జ్ఞానవకమున్నాయి మంగపతిరావు గారూ!- అవి జ్ఞాన కిరణాలు. వాటిని తలుచుకుంటే నాలో చెప్పలేని ఆనందంతో ఏదో గొప్ప అనుభూతి కలుగుతోంది. ఆ రోజు నేను ఇల్లు వీడిచి పోవాలని నిశ్చయించుకొన్నాను. వారి కాళ్ళపై వాలి బోరుమని ఏడ్చాను-వారు లేవదీసి ఏమన్నారో తెలుసా?

మంగపతి.- (లక్ష్మి వంక నిశితంగా చూస్తూ ఉబాటు జాలితో)

శ్రీ లక్ష్మి:- "లక్ష్మి! పరిస్థితులకు

కళ కోసం

కళాకారుడు ఎప్పుడూ లొంగి పోరాదపరికిస్తూ ఉంటారు)

దమ్మా!- ఆశా జ్యోతికి ఆజ్యం పోస్తూ ముందుకు సాగినప్పుడే కళాకారుని వల్ల ఈ సంఘానికి కొంత మేలు జరుగుతుంది. ఈ సంఘానికి నువ్వు భయపడి ఏడవకూడదమ్మా!-" అయ్యో మన సంఘం ఇంకా ఈ స్థితిలోనే ఉందా! ఎప్పటికి దీనికి ఉత్తమ సంస్కారం లభిస్తుంది" అని సంఘం కోసం ఖాలిపడాలమ్మా-అప్పుడే కళాకారిణిగా నీ విద్యుక్త ధర్మం అవగత మౌతుంది. ఒక ఉత్తమ ఆశయ సిద్ధికి భగవంతుడు నిన్ను నాకు దత్తం చేసాడు. ఈ తాత్కాలికమైన స్వార్థ

జె. ఎస్. కృష్ణశాస్త్రి

పూరితమైన ఆవేశాలకు మనం గురి కాకూడదమ్మా" అన్నారు.

మంగ:- నిజమేలక్ష్మీ! వారట్టి మహోన్నత ఆశయాలు కలవారుకనకనే, ఆరోజుబార్ని ద్వేషించినవారు. ఈరోజు వారికి అంజలిఘటిస్తున్నారు. నిజంగా ఇన్ని విషమ సంఘటనలను ఎదుర్కొని వారు గనుక, ఈ కళారంగంలో నిలవ దొక్కుకోగలిగారు,

శ్రీలక్ష్మి:- (నవ్వి) అలా ఎవరైన పొగడితే గురువుగారేమంటారో తెలుసా మీకు?

మంగ:- ఏమంటారు?

శ్రీలక్ష్మి:- నామీద ఏదైనా సానుభూతి ఉంటే, ఇలా నన్ను పొగడకుండా, ఈ నాటకకళ పైకిరావటానికి నిండు హృదయంతో ఒక తృణసహాయంచేసినా ధన్యుణ్ణంటారు.

మంగ:- (నవ్వుతూ) మరి-కళాకాణ్ణి-రచయితను-ఇంకా భోజనం చెయ్యలేదు. ఆకలిమీద ఉన్నాను. ఇలానే బాధపడటం ఈ కళారంగానికి ఎంత నష్టమో ఆలోచించావా?-మరి నాక్కూడా ఏదైనా సహాయం చెయ్యాలినువ్వు-

శ్రీలక్ష్మి:- పరిస్థితులే!... అ ఆ తే ఉండండి ఇప్పుడే వస్తాను.

(లోపలికి వెళుతుంది)

(మంగపతిరావు గదినంతా ఒకమారు

(శ్రీ లక్ష్మి ప్రవేశం- ద్రాక్ష పండ్ల గుతితో)

శ్రీ లక్ష్మి;- ఇంత కంటే ప్రస్తుతం ఈ దానురాలు ఇచ్చుకోలేదు- దయతో (దగ్గరగా వచ్చి చేతికి ఇవ్వబోతే, నోరు తెరుస్తాడు మంగపతి)

(సిగ్గుతో నోటి కందిస్తూ ఉంటుంది శ్రీ లక్ష్మి)

మంగ:- (ఒక్కొక్క ద్రాక్షకాయ తింటూ) నవరస భరితమైన శకుంతల నాటకం నీకు తెలిసిందే!

శ్రీ లక్ష్మి:- (ద్రాక్ష పండ్ల గుత్తి-మంగపతి చేతికిచ్చి) ఏమిటి నడెన్‌గా ఇలా మొదలు పెట్టారు

మంగ:- ఆ నాటక మంటే నా కెంతో ప్రత్యేక అభిమానం-

శ్రీ లక్ష్మి:- అయితే?

మంగ:- ఇట్టిమనవంటి మధుర నన్ని వేళమే కల్పించాడు. నాటకకర్త దాంట్లో (ఇద్దరూ ఒకరి నొకరు ఆప్యాయంగా చూసుకుంటారు చేతులుకలుపుకుంటారు)

ఆ నాటక కథా గమనానికి ఆధారం ఒకే ఒక వస్తువు. ఏమిటో తెలుసా?

శ్రీ లక్ష్మి:- (ఆలోచించి,చంచలమైన కళ్ళతో మంగపతిరావు తన వేలికి ధరించిన "ఉంగరాన్ని చూపిస్తుంది)

మంగ:- గ్రహించావే:- రసికురాలవే (ఉంగరం వేలు నుంచి తీసి) అలా, ఇదే ఉంగరం నా ప్రేమ చిహ్నంగా నిలిచిపోతాలంటే నువ్వు...

నా దానివి... (దగ్గరకు జరుగుతూ ఉంటాడు)

(ఉంగరాన్ని శ్రీ లక్ష్మివేలికి తొడుగుతాడు)

శ్రీ లక్ష్మి:- నా కంత అదృష్టమా?

మంగ:- శ్రీధరంగారు నీకు ప్రసాదించిన ఉత్తమ సంస్కారమే ఈ నీఅదృష్టానికి కారణం-

శ్రీ లక్ష్మి:- (సంతోషంగా) ఏమండీ

మంగ:- (దగ్గరకు తీసుకొని లక్ష్మి నిన్ను వివాహం చేసుకుంటాను ఎన్నో మాసాలుగా మాసనికంగా ఎంతో తర్జన భర్జన చేసుకొని, చివరికి ఈ నిర్ణయానికి వచ్చాను. నా హృదయ భారం నేటికి తీరింది. ప్రశాంతత ఏర్పడింది. నువ్వు గృహిణిగా ఎట్టి ఆటంకములు లేకుండా నాటక కళారాధన చేసుకోవటమే నా లక్ష్యం.

శ్రీ లక్ష్మి:- చూడండీ- నేను ఒక-

మంగ:-(శ్రీలక్ష్మినోటినిమూసి)పద్మం బురదలో పుట్టిందేగా! నాకు కావాల్సింది! నీతీ- నిజాయితీ. అవి నువ్వు ఏ పరిస్థితిలో ఉన్నా అలంకారలుగా నీలో నిలిచిపోయాయి. నువ్వుకళాకారిణిగా నా అర్ధాంగివి అవటమే నేకోరేది- నువ్విం కేమీ చెప్పొద్దు-మన ఇన్నాళ్ళపరిచయం, అనుభవం వల్ల అన్నీ తెలుసు కున్నాను.

శ్రీ లక్ష్మి:- (మంగపతి పాదములపై వాలి) ఈ పాదపద్మముల నీడలో నాటక కళాసేవ చేసుకుంటాను.

మంగ:- (పైకి లేవదీసి) లక్ష్మీ!

శ్రీ లక్ష్మి:- (ఉంగరం చూసుకుంటూ) మీ రిస్తున్న ఈ ఆశ్రమం ప్రతిరోజూ నాలో మానసికంగా రేగే ఎన్నో తుఫానులకు ఉపశాంతి కలిగిస్తుంది. సంఘంలో నా కొక స్థానం కల్పిస్తుంది.

(కేశవరావు—శ్రీ ధరం వస్తారు)

కేశ:- హలో మాగపతిరావుగారూ! ఈ వేళప్పుడు ఏమిటి ఇలాదయచేసారు.

మంగ:- (శ్రీధర్‌లో) నమస్కారమండీ.

శ్రీధర్:- నమస్కారం-కూర్చోండి.

మంగ:- చాలా ప్రొద్దుపోయింది-వస్తానండి.

శ్రీధర్:- మీ కొక్కరికేనా?

మంగ:- కాదనుకోండి- అయినా-రేపు కలుసుకుంటాను మిమ్మల్ని

శ్రీధర్:- కూర్చోండి పరువాలేదు. నాటకం ఎలా ఉందను కుంటున్నారు

మంగ:- చాలా బాగుందని. మీరు మద్రాసు పోలేదా?

కేశ:- మీ కెలా తెల్సింది శ్రీ లక్ష్మి చెప్పిందా?

మంగ:- అవును.

కేశ:- అలా చెప్పరేం మరి. సమితి ఆర్గనైజేషన్ విషయాలు ఇలా చెప్పటం ఏమీ బాగాలేదు

శ్రీధర్:- (కేశవరావుని వారిస్తూ) కేశవ్- (మంగపతారావుతో) అమ్మయ్య! ఎక్స్‌ప్రెస్‌కు వెళదామని బయలుదేరాం-సరిగా మేం వెళ్లే సమయానికి అడిపోనే పోయింది.

శ్రీలక్ష్మి:- ఇవ్వాళ డెట్టు తీసుకోండి. రేపు వెళ్ళొచ్చుంటే విన్నారూ?

మంగ:- ఎలాగూ కూర్చోపెట్టారు కనుక- ఈనాటకం మీకు సమర్పించుకునేపోతాను. (నాటకం స్క్రిప్టు శ్రీధర్‌కు ఇస్తాడు)

(ఇంకా ఉంది)

దేశ ఆర్థిక అభ్యున్నతికి చేతి పరిశ్రమల దోహదం

1970 డిసెంబర్ 8వ తేదీ నుండి డిసెంబర్ 12వ తేదీ వరకు చేతి పరిశ్రమల వారోత్సవం జరుపబడుతున్నది.

ప్రజల సంస్కృతి సంప్రదాయాలు వారి లలితకళల ద్వారా వెల్లడిఅవుతాయి. మానవుని అభివ్యక్తత చేతి పరిశ్రమలలో యిమిడిఉంది. మానవ జీవితంలోని ఉచ్ఛత, వైవిధ్యం అంతా చేతిపరిశ్రమల వివిధ రకాల వస్తువులలో వ్యక్తం అవుతాయి. మానవ జీవితం ఎంత పురాతనమైనదో చేతి పరిశ్రమల చరిత్ర కూడ అంతే పురాతనమైనవి. అనాది కాలం నుండి భారత దేశంలోని చేతి పరిశ్రమల వైవిధ్యానికి కళానైపుణ్యానికి అందచందాలకూ ప్రఖ్యాతి గాంచాయి. ఈజిప్టు దేశ రాజ వంశీకుల మృత కళేబరాలకు తొడుగులుగా ఉపయోగించబడిన మేలిరకం సన్నని వస్త్రాలు భారత దేశం నుండి ఎగుమతి అయినా అనే విషయాన్ని యిప్పుడు సర్వత్రా అంగీకరిస్తున్నారు మహిం జీధార్, హరప్పా శిథిలాలలో లభించిన రాగి, యిత్తడి, లోహపు వస్తువులపైగల చెక్కడాలను పరిశీలించినప్పుడు పూర్వ కాలంలో యిక్కడి కళాకారుల హస్తకళా నైపుణ్యం ఎంత ఉన్నత స్థాయిలో ఉండేదో స్పష్టమవుతుంది. ఆ నాటి కళాకారులు వృత్తి పనివారలు తమ వృత్తులలో శిఖరాగ్రాన్ని అందుకోవడమే గాక సంస్థలుగా ఏర్పడి పని చేసినట్టుగా కూడా తెల్పే ఆధారాలు కనిపిస్తాయి. మన దేశంలోని కుల వ్యవస్థ యీ విషయాన్ని రుజువుచేస్తుంది. రామాయణం,గ్రంథాన్ని అనుసరించి శ్రీరాముడు అజ్ఞాతవాసం నుండి విజయంతంగా తిరిగి వచ్చిన సమయంలో అయోధ్య పట్టణంలోని పౌరులు వ్యవస్థ ప్రాతిపదికపై నగల వ్యాపారులు కుమ్మరి, దంతపు పనివారలు, సుగంధ వ్యాపారులు, నేత పనివారలు వడ్రంగం పనివారలు మొదలైన వారు. ఆయనకు స్వాగతంచెప్పారు. మొగలు చక్రవర్తులు చేతి పరిశ్రమలను ప్రోత్సహించి, పోషించిన-విషయం జగత్విదితం ఆ తర్వాత చారిత్రక కారణాల వల్ల భారతీయ చేతి పరిశ్రమలు మరుగున పడిపోయాయి.

మనకు స్వాతంత్ర్యం లభించిన తర్వాత మన సాంస్కృతిక, సాంఘిక, ఆర్థిక జీవన రంగాలలో చేతిపరిశ్రమలకు పూర్వపు ఔనత్యాన్ని, సముచిత స్థానాన్ని తిరిగి కల్పించడానికి మనం గట్టిగా కృషి చేయనారంభించాము. చేతిపరిశ్రమ కేవలం ఒక సౌందర్య వరమైనది కాదు. భారత దేశం వంటి దేశంలో పరిశ్రమగా దీనికి ఆర్థిక పరంగా కూడ ఎంతో ప్రాముఖ్యత ఉంది. స్వయం ఉపాది నూతంపై యీ పరిశ్రమ ఆధారపడిఉంది. ఈ పరిశ్రమలలో ప్రస్తుత: ఎక్కువ శ్రమ పడాల్సి ఉంటుంది. పెట్టుబడివ్యవసాయాలనిష్పత్తి అనుకూలంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలనుండి కార్మికులు పట్టణప్రాంతాలకు వలస వెళ్ళే తత్వాన్ని యిది నిరోధిస్తుంది. ఈ అంశాల వల్లనూ, యీ పరిశ్రమల మూలవేర్లు గ్రామీణ వర్గాలలో ఉన్నందువల్లనూ సహకార ప్రాతిపదికపై ఏర్పాటుకు యివిదోహదం చేస్తాయి. అధిక సంఖ్యలో శ్రామిక జనం ఉండి. తగిన పెట్టుబడి లభ్యం కాక పట్టణ ప్రాంతాల పల్లపు ప్రదేశాలలో జనాభా కేంద్రీకృతం అవుతున్న భారతదేశంలో ఆర్థిక,సాంఘిక సమస్యలను పరిష్కరించడానికి యీ రంగం ఎంతో ఉపకరిస్తుంది భారీ పరిశ్రమల స్థాపనలోగల లోపాలేమీ లేకుండా చేతి పరిశ్రమల అభివృద్ధితో ఆర్థిక ప్రగతిని సాధించవచ్చు. ఈ పరిశ్రమలు గ్రామీణ సమాజం స్వభావాలను పరిరక్షించడమేగాక వాటి పెంపుదలకు దోహదం కల్పిస్తాయి. ఇటీవల యాత్రావిషయాలను పరిశ్రమగా పెంపొందిస్తున్న కారణంగా అంతరాతీయంగా చేతి పరిశ్రమల అభివృద్ధికి అవకాశం ఏర్పడింది. వివిధ ప్రదేశాలను సందర్శించే యాత్రికులు తాము సందర్శించిన ప్రాంతాలలో చౌకగా లభించే ఆకర్షణీయమైన వస్తువులను సహజంగానే కొనుగోలు చేస్తారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు మధ్య జాతీయ సమైక్యతను పెంపొందించడంలో చేతి పరిశ్రమలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.

రంగు రంగుల వస్తువులు

రంగు రంగుల చేతిపరిశ్రమల వస్తువుల తయారీలో ఆంధ్రప్రదేశ్ ప్రఖ్యాతి వహించింది. నర్సాపూర్‌లేసులు, ఏలూరుఉన్నీ తివాచీలు, వరంగల్లు లోహపు వస్తువులు బిద్రీ నిర్మల్ వస్తువులు, కళాత్మకమైన వస్త్రాలు వివిధ రంగాలలోని కళాకారుల కళా నైపుణ్యానికి నిదర్శనగా నిలుస్తాయి. హస్తకళాకారులు వృత్తిపనివారలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రప్రథమంగా చర్యలు తీసుకున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రమిగా ఉంది, ముఖ్యమైన చేతి పరిశ్రమలను సహకార సంస్థలుగాగానీ శాఖ పరంగాగానీ వ్యవస్థీకరించి, వృత్తి పనివారలకు వ్యవస్థాపరమైన సహకారాన్ని అందజేస్తున్నారు. ఈ నాడు రాష్ట్రంలో దాదాపు 60 చేతి పరిశ్రమల సహకార సంఘాలు 8000 మంది సభ్యులతో పనిచేస్తునా యి. వృత్తి పనివారల స్థితిగతులను మెరుగుపర్చడానికి వీలుగా వారికి శిక్షణ సౌకర్యాలు కలిగించడం, ఆర్థికరూపేణా సహాయం అందజేయడం డిజైనులు నాణ్యతను పెంపొందించే విషయంలో సహాయం చేయడం. ఉత్పత్తులకు మార్కెటు కల్పించడం వంటి కొన్ని ముఖ్యమైన చర్యలను ప్రభుత్వాలు తీసుకున్నది. చేతిపరిశ్రమల రంగంలో వివిధ పథకాలఅమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా రూ. 15లక్షలురేటా యిస్తున్నది. మార్కెటింగ్ విషయంలో మధ్యదళారీలను తొలగించే ఉద్దేశ్యంలో రాష్ట్రంలోను, బయటి ప్రాంతాలలోను, విక్రయశాలలను ఏర్పాటు చేశారు. ఈ విక్రయశాలలో రాష్ట్రం ఉత్పత్తులనేగాక పరస్పరం యిచ్చిపుచ్చుకునేప్రాతిపదికపై యితర రాష్ట్రాల ఉత్పత్తులనుకూడా విక్రయిస్తున్నారు జాతీయస్థాయిలోగల డిమాండును, మన చేతిపరిశ్రమల వస్తువులను

(మిగతా 4వ పేజీలో)

బస్సు ఆగింది

"అయ్యా! బస్సు చెడిపోయింది. మీరు 'అతను' కంటె బాగున్నాడా?"

కాస్తా దిగాల"

.....

"ఏమిటీ! బస్సు చెడిపోయిందా?"

"హాయ్! ఖర్మ! అయిందీ?"

"రామచంద్ర ప్రభూ! ఈ అడవిలో ఇదేమిటి పరిక్షనాయనా?"

"ఛీ! ఛీ! ఈ బస్సు లెప్పుడూ ఇంతే! ఎప్పుడూ సరిగ్గా నడవ్వు"

"హు! ఇవాళ భోనగిరి నవ్యంగాచేరితే రేపు ఉదయం గుట్టకు పోవాలను కున్నా! ఏదీ, ఒదిరేట్టు లేదే"

"అయ్యల్లారా! దయచేసి బస్సుదిగి ఒ చేయిచప్పట్లాలి",

* * *

"ఏమండోయ్"

"ఊ"

"వింటున్నారా? కండక్టరేమంటున్నాడో?"

"ఆ! మీరు ఊరకొందురూ! ఎవరో ఒకరు దిగినెడతారు!!"

"హబ్బ! హబ్బ! మన అభిప్రాయాలు కలిసాయండోయ్! ఇంతకీ మనదేవూరు?"

"వంగపల్లి లెండి"

"చిన్నగా అంటూరేమిటండీ? మాఊరూ అదేనండోయ్? ఎంత విచిత్రంగా కలుసుకున్నామండీ ఇంతకూ మీకు సింగినాదం సుబ్బయ్యగారు ఏమైనా బంధువులా?"

"ఆ! ఏదో దూరపు బంధుత్వం...మా తాతగారు....."

"....."

"మమ్మీ"

"ఏంటమ్మా?"

"బోరు కొడ్తుంది"

"నేనేం చేయనుచెప్పు, రేడియోటూబ్స్ చెయ్యి. 'వివిధ భారతి' [illegible] వస్తుంది."

"టిక్"

"నుఖ్‌మే సుఖ్ సాధియాం... దుఖ్‌మే కోయీ నహీ....."

"ఆహా! ఏం చక్కగా 'ఎక్స్‌ప్లేన్' చేసారండీ ఆగాయకుడు! నిజాన్నికాచి వడబోసేటి రికార్డులో వట్టి..."

"క్షమించాలి. ఇలా అడుగుతున్నందుకు మీరు మరేమీ అనుకోవద్దు. మీరు సైన్సు టీచర్లా?"

"కాదండి నేను టీచర్‌ను కాదు. జూనియర్ కాలేజీ సైన్సు లెక్చరర్‌ను"

"అనా! అదేకోవకు చెందిన వారేగదా!"

* * *

"ఒరేయ్! మల్లిగా! ఈ బస్సు ఇయ్యాళ కదలనట్టుందిరోయ్" "అవునెహ! ఆ టిక్కట్టు ముక్క కండక్టరుకిచ్చి డబ్బు తీసుకో "నడచి పోధాం"

"ఓరి నీ కడుపు కాల! ముందే నడచి పోతే ఈ పాటికి గూడెం చేరే వాళ్ళుంగదరా"

"మరే"...

"అయ్యా! దయచేసి బస్సును కాస్తా నెట్టాలి. లేక పోతే బస్సు కదలదు"

"ఊ! ఎందుకు కదులుతుందీ? అందులో ఓ "పార్టు" సరిగ్గా ఉంచేనా!" "మంజూరయిన డబ్బంతా సిబ్బందికే సరిపోదాయె"

"నిజం చెప్పారు!! కాస్తా మీ చేతుల్లో ఉన్నా వ్రతిక ఇటు ఇస్తారూ"...

"వ్రతిక తర్వాత చదువుకోవచ్చు ముందు నా ప్రశ్నకి సూటిగా జవాబు చెప్పండి. ఇలా ఎన్నాళ్ళు మనం బాధలు పడాలి? దీనికో సరియైన మార్గం లేదా?"

"నన్నడిగితే. నేనేం చెప్పగలను చెప్పండి?"

"మీరు అలా తప్పుకో కూడదు. మీరు ప్రజలు... మనది ప్రజా ప్రభుత్వం... ప్రభుత్వం నేడీ విధంగా ఉందంటే అది మీ అసమర్థతే...ఇది నేను సహించను"

"అయితే...నన్నేం చేయమంటారు?"

"అందుకే మా పార్టీకి వోటు వేయమని చాలాసార్లు చెప్పాం" ఎన్నో ప్రకటనలు చేసాం. ప్రభుత్వం తప్పులన్నీ వెదకి వెదకి పట్టుకొని శాసనసభలో వెల్లడించాం. కానీ లాభం? ప్రజలు మమ్మలను గుర్తించడంలేదు"

"నిజమే! కానీ ఈ సందర్భంలో నేనో సంగతిమీకు మనవిచేయక తప్పటంలేదు. ప్రజలు న్యాయాన్నివిస్మరిస్తున్నారు. ధనానికు లొంగిపోతున్నారు....."

* * *

"నీరజా! ఆ వెనకసీటువైపు ఒసారిచూడు! 'అతను' మనవైపే కొంచెంగా చూస్తున్నాడు."

"అబ్బ ఉండవే; కథమాంచి నస్పెన్సులో ఉంది! హీరో రామారావు వెంబడి విజయా...నీరజా...నిర్మలా... అంతా వెంటబడుతున్నారు."

"అబ్బ! హీరో అంత అందంగా వున్నాడా! మన వెనకసీట్లో కూర్చున్న

ఎస్. రాంబాబు

న్నదైనా భాతరుచేసారా? అని, అందుకేనే...ఆ కొంప అట్లా అమోరిస్తోంది".....

* * *

"ఒరే! ఎల్లిగా ఇంకాకుకుంటావేంరా? దిగు! దిగు! నడిశెల్దాం!"

"శీ! శీ! ఎదవబస్సు! మన దున్న పోతులకట్టినా ఈపాటికి చేరే వాళ్ళుంగదారా"

"మరే".....

"ఉక్కు బోస్తుందే! హే! నారాయణ! ఎట్టి విపత్తు వాటిల్లినదిరా తండ్రీ!

"విచారించకండి ఆ శ్రీమన్నారాయణుడు మీలాంటి భక్తుల ప్రార్థనంను ఊరేకే బోనియ్యడు. ఆ పరమాత్ముడు వస్తునే ఉండాలి... వస్తునే ఉండాలి... నిరికింపజెప్పకుండా [illegible] పురంబు నుండి"...

"ఏమో, ఏమొస్తాడో! ఆ లక్ష్మీ నృసింహునికే నా మీద 'దయ' ఉంటే,నా గుట్టు వయాణాన్ని ఆటంక పరుస్తాడటండి?"

"అమ్మమ్మా! అలా దేవుని మీద నెపం వేయకండి. ఆ పరంధామునికి భక్తులను పరీక్షించడం సహజంకదండీ!ఇంకకి ఇమరి దగ్గర కాస్తా సక్యం ఉంటే పెడతారూ...

"దానికేం,తీసుకోండిఅచార్యులవారూ"

"అమ్మమ్మా! ఇంకా వైష్ణవ భక్తి పడ్డాయా? ఇవాళనేను ఇనుమను ముట్టదూమ్మీద బతుకుతున్న— దన్నమాట! ఇంతకీ తమరి నామధేయం ఎమిటా సెలవిచ్చారుకాదు"

"ఆది శేషు లెండి"

"ఆ హా హా! ఏందివ్య నామ మండీ మీది, అంబాల్ సత్యమంతా ఘనంగా ఉండనుకోండి... ఆ వెనకటి 'చేర్ల'తోనే ఏదో ఒక 'శుభసూచన' ఉండేదిలెండి. రామ! రామ మరీ ఇప్పటి పేర్లు ఉన్నాయి చూళారూ! అ సహ్యంగా ఉంటన్నాయి. రెమ్మి...పవీ...క్వీను... ఏం పేర్లండి ఇవి?'

"బాగా సెలవిచ్చారు! నాకూ అప్పుడప్పుడూ- అప్పుడప్పుడేమిఖర్మ!ఎప్పుడూ ఇదేఆలోచనంచేనమ్తుండి! మనసంస్కృతి మన సాంప్రదాయాలు రోజు రోజుకూ క్షీణించి పోతున్నయనే బాధ నాకు తీరని అశాంతి కల్గిస్తుందంటే నమ్మండి"

"కాదండీ మరి! ఇంకా మనలాంటి సనాతనాచార వరులు ఇలా బతికి ఉన్నప్పుడే మన సంస్కృతికి ఎంతటి దుస్థితి పట్టిందో చూశారా? మనం అయింత "పుట్టుక్కు"మన్నవా,మన"అవారాలు... గోవింద! గోవింద!"

"ఛ! ఛ! అలా అపశకునం వలకక్కండి మీరుమరీను! మనం మన సనాతన సంప్రదాయాలకొరకైనా వెయ్యేళ్లు బ్రతకాల్సిందే"

"తమమాటకి తిరుగా!"....

* * *

"సార్లూ! ఇకనైనా మీరు బస్సునంగతి చూడకపోతే... నేనేంచెయాలి చెప్పండి?"

"చూడండి! కండక్టరు గారూ! ఎవరికి వాళ్ళే వాళ్ళ మాటల్లో మునిగున్నారు! ఒక్కరూ బస్సునంగతి పట్టించుకోరేం?"

"వాళ్ళనంగతి అలా ఉంచండి! కనీసం మీరైనా"...

"క్షమించాలి. నా బెయ్యిని పెద్ద దెబ్బ తగిలి "ప్రాక్చర్"అయింది నిన్ననేకట్టు విప్పాను. లేకపోతేనా....."

* * *

"సార్! ఆఖరిసారిగా కోరుచున్నాను. దయచేసి బస్సును కాస్తానెట్టండి. ఒక్క నిమిషంమాత్రమే...ఎవరూమాట్లాడరేం... అయ్యా! ఆచార్యులవారూ?"

"కండక్టరూ! నీ కండ్లూ నా మీదనే పడ్డాయా? ఇవాళనేను ఇనుమను ముట్టరాదేమో! రాత్రికి స్వామివారికి నైవేద్యం చేయాల్సిన పెరుటుకదా ఇవి?"

"అయ్యా మీపేరేమిటో... మీరు"...

"ఆదిశేషులెండి...చెయ్యివెయ్యరంలో నాకేం అభ్యంతరం లేదు. కానీ నేనేం భిముజ్జికాను! ఒక్కణ్ణి ఈ 'తాటకి'లాంటి దేహాన్ని నెట్టడానికి..... ఏమంటారు? ఆచార్యులగారూ?"

"చిత్రం! చిత్రం! మీ ప్రతి మాటలోనూ భారతీయత కొట్టవచ్చినట్టు కన్పిస్తుందంటే నమ్మండి"

"సార్! మీరు చదువుకున్నవారు! కనీసము మీరైనా అర్థం చేసుకొని....."

"మాడు, మిస్టర్ కండక్టర్! లేవు నా 'డిపార్టుమెంటల్' 'లెడ్డు' ఇంది. ఈబస్సు ఫేలయితే ఇంకో బస్సులో చేరగలను... కానీ నాటెస్టు...క్లీజ్...ఐడోంట్ లైక్‌టు వేస్టు మై వాల్యుబుల్ టైమ్"

* * *

అబ్బ! అబ్బ! ఈ మగవాళ్ళు ఎవరికి వాళ్లే తప్పుకుంటారేం? మేం మగవాళ్ళ మయిపుట్టినా బాగుండేది!

ఇప్పుడేమి మునిగి పోయిందీ అంట! నువ్వు ప్రయత్నిం చ్‌వే- నువ్వు ప్రయత్నిస్తే... ఏమేస్... నీ ప్రయత్నంవృధా పోదు మరీ"

* * *

నీరజా? బస్సు ఇక్కడ ఆగటంనాకు చాలా నచ్చిందే! ఈ ప్రదేశం ఎంత అందంగా ఉందో చూడు... ఆ పచ్చని పొలాలు... ఆ నల్లని గుట్టలు... అచ్చు. నవల్లో రాసినట్లుగా లేదూ?"

"ఔను. ఇక్కడ షూటింగ్ తీస్తే బాగుంటుంది కదూ!"

* * *

"అయ్యా... మీరెవ్వరూ నా మాట వినటంలేదు... నేను వెళ్ళి ఆ బెట్టు క్రింద కూచుంటాను... కొద్ది సేపట్లో వేరే బస్సు రావచ్చు"

* * *

"ఏమేయ్"

"అబ్బ! ఏంటుండీ, మీరు తుతీరు... బస్సులో"...

"అదికాదే!ఆ కండక్టర్ దిగిపోయాడా చూడు..."

"ఓహ్! అద్దా నంగతి. ఇప్పటినుంచి పేపరు చాటు చేసుకున్నాడ్లా ఇక ఆ పేపరు చదవటం మానేయండి"

"ఏమేస్: నన్ను మరీ అలా తేలిగ్గా తీసుకోకు. ప్రజాసేవను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకున్నవాణ్ణి"...

"వస్తోంది...వస్తోంది"

"ఏమిటి"

"వెనకనుంచో బస్సు వస్తోంది...

(మిగతా 5వ పేజీలో)

అద్భుతమైన రుచి
ఒక లక్షణమైతే
బలవర్ధకమైన పోషకత్వం మరొక శ్రేష్టమైన లక్షణం
ఒహో! కరకరలాడిస్తూ తినటం పోష

ఈవారం గ్రహబలం

3-1-1971 నుండి 9-1-1971 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ., మానేజింగ్ డైరెక్టర్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ (రిజిస్టర్డు), చిక్కడపల్లి మెయిన్‌రోడ్, హైదరాబాద్-20.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈవారంలో మీ ఆర్థిక స్థితి మీ మనస్సుకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారమంతా మీచేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనేఉంటుంది. కాని ఖర్చులు చాలా ఎక్కువగానే ఉండటంవల్ల మాత్రం మీరీ వారంలో ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువ చేసుకొనే వీలుండకపోవచ్చు. మీవృత్తివ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ ఈ వారపు ద్వితీయార్థంలో మీకు అనుకూల ఫలితాలునీయవచ్చు. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీకు తమ సహకారాన్ని అందజేస్తూనే ఉంటారు. వార మధ్యంలో మీ పిల్లలఆరోగ్యం విషయంలో మాత్రం జాగ్రత్త అవసరం. మీరీవారంలో తలపెట్టుకున్నకార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగలవీలున్నది. మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిసేయవలసియుంటుంది వారమధ్యంలో యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండానూ, మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండానూ జాగ్రత్త పడటం అవసరం

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగల్గుతాయని చెప్పవచ్చు. ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి కాని మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసిన అవసరం మాత్రం ఉంటుంది. వారాంతంలో మాత్రం యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండా జాగ్రత్త పడటం అవసరం. మీ కుటుంబ వాతావరణం సర్వ సాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. ఈ వారపుద్వితీయార్థంలో మీగృహానికి అతిథులు విచ్చేయటమూ, మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులుకాగల్గుటమూ సూచించబడుతున్నాయి. మీ ఆర్థిక స్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తి నీయగల్గుతుందని చెప్పవచ్చు. ఈ వారమంతా మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. ప్రథమార్థంలో ఖర్చులు అధికంగా ఉన్నా మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి. కోర్టు కు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషను ఈ వారంలో మీకు మంచి ధనలాభం సూచించబడుతోంది. ఈ వారపు ఆద్యంతాలలో ఖర్చులు అధికంగానే ఉన్నప్పటికి మీరీవారంలో తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పగల వీలున్నది మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడ గల్గుతుంది. కోర్టుకు సంబంధించినవిషయాలూ స్పెక్యులేషనూ ఈ వారంలో మీకు లాభదాయకమే కాగల్గుతాయి మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీ మనస్సు కెంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుందని చెప్పవచ్చు. మీ గృహంలో గాని, సన్నిహితులైన బంధుమిత్రుల గృహంలో గాని ఏవైనా శుభ కార్యాలు జరగటమూ మీరు వాటిలో వింతోత్సాహంతో పాల్గొని ఆనందించటమూసూచించబడుతున్నాయి మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం మీకు విజయాన్నే సాధించిపెట్ట గల్గుతాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభించటమూ అందువల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుటమూ సూచించబడుతున్నాయి. మీ ఆరోగ్యం సంతృప్తి కరంగానేఉంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ప్రథమార్థంలో మీరుచేసే ప్రయత్నాలకు ఏవో ఆటంకాలు ఎదురౌతూ ఉంటాయి. కాని ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తూ ఉండటంవల్ల మీరు మీకుసంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు. మీ ఆరోగ్యం సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషను ఈ వారంలో మీకు అనుకూల ఫలితాల నీయగలవు

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

మీ ఆర్థిక స్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈవారపు ప్రథమార్థము మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది. ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీరీవారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని అభివృద్ధి సాధించగల్గుతాయి. కోర్టుకుసంబంధించిన విషయాలూ. స్పెక్యులేషనూ మీకు ఈవారంలో లాభదాయకమే కాగల్గుతాయని చెప్పవచ్చు. మీకుటుంబ వాతావరణం ఈవారంలో మీకు తప్పక ఆనందోహాలను అందజేయగల్గుతుంది. ఈవారపు ప్రథమార్థంలో మీగృహంలోగాని మీకు సన్నిహితులైన బంధుమిత్రుల గృహాలలో గాని ఏవైనా శుభ కార్యాలు జరగటమూ, మీరు వాటిలో ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఆనందించటమూ సూచించ బడుతున్నాయి. మీరీవారపు ప్రథమార్థంలోతల పెట్టుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతమే కాగల్గుతాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. అందువల్ల మీరు మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

వృశ్చికం

(విశాఖ, 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈవారమధ్యంలో మీగృహానికి అతిథులు విచ్చేయటమూ: మీరువారిని ఎంతగానో ఆదరించి వారిమన్ననకు పాత్రులు కాగల్గటమూ సూచించబడుతున్నాయి. మీ ఆర్థికస్థితి మీకీవారంలో సంతృప్తినీయగలుతుందనే చెప్పవచ్చు. ఈ వారపు ఆద్యంతాలతో మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురుచూచిన డబ్బు సకాలంలో లభించకపోయినప్పటికి మీకేమీ ఇబ్బంది కలుగదు. వైపెచ్చు వార మధ్యంలో మీకుమంచిధనలాభం సూచించబడుతూండటంవల్ల మీరీ వారాంతానికి ఏ కొంత మొత్తాన్నా నయినా నిలువ చేసుకొన గల్గుతారని చెప్పగల వీలున్నది మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈ వారమధ్యంలో మీకు అనుకూల ఫలితాల నీయగల్గుతాయి. మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వార మధ్యంలో నిర్ణయించుకొనటం మంచిది. మీ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరీ వారంలో ఏ ముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ప్రథమార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు. మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండాతగు ముందు జాగ్రతలు తీసుకోవటం అవసరమే కాగలదు. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీ కు మనశ్శాంతినీ, ఉత్సాహాన్ని అందజేయగలదిగానే ఉంటుంది మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం అంతగా సంతృప్తికరంగా లేకున్నా వారు మీకు తమ సహకారాన్ని అందజేస్తూ ఉండటం చేత మీకేమీ లోటు మనివించదు. మీఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీరు ఇతరులకు అధికమైన మొత్తాలలో డబ్బు చెల్లించవలసి యుండటమూ, సరియైన సమయంలో చేతిలో తగినంత డబ్బు లేక ఇబ్బంది పడటమూ తప్పనిసరి కావచ్చు. ద్వితీయార్థంలో ఈ ఇబ్బందులన్నీ తొలగిపోతాయి. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగి పోతాయి.

మకరం

(ఉత్తరాషాఢ,2,3,4 శ్రవణం,ధనిష్ఠ 1,2)

మీఆర్థిక స్థితినిగూర్చి మీరీవారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈ వారపు ప్రథమార్థంలో మీరు తప్పక మీ చేతికందుతుందని ఎదురుచూచిన డబ్బు సకాలంలో మీకు లభించక పోయినప్పటికి మీకేమీ ఇబ్బంది కలుగదు. వారాంతంలో మంచి ధనలాభం సూచించబడుతుంది. కాని ఖర్చులు చాలాఎక్కువగానే ఉండటంవల్ల మీరీవారాంతానికి ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువ చేసుకొనే వీలుండక పోవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈవారాంతంలో మీకు లాభదాయకం కాగల్గుతాయి. మీ కుటుంబ వాతావరణం మీకు తప్పక మనశ్శాంతిని ఉత్సాహాన్ని అందజేయగల్గుతుంది. మీ బంధు మిత్రులు, మీ కుటుంబమందలి వ్యక్తులు మీకు తమ సహకారన్నితప్పకఅందజేస్తారు. మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతములో నిర్వహించ ప్రయత్నించటం మంచిది ప్రథమార్థంలో మీరు చేసే ప్రయత్నాలకు ఏవో ఆటంకాలే ఏర్పడుతూ ఉండవచ్చు. మీ ఆరోగ్యం మాత్రం సంతృప్తి కరంగానే ఉంటుంది

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

మీకుటుంబ వాతావరణం ఈవారంలో మీకు తప్పక మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. ఈవారపు ప్రథమార్థంలో మీ సన్నిహిత మిత్రులు మీ గృహానికి విచ్చేయటమూ, వారితోకలసి సరసనల్లాపాలాడుతూ మీరు కాలాన్ని హాయిగా గడిపివేయ గల్గటమూ సూచించబడుతున్నాయి. వారాంతంలో మాత్రం మీరు మీపిల్లల ఆరోగ్యం విషయంలోశ్రద్ధ వహించవలసియుంటుందిమీఆర్థికపరిస్థితిని గూర్చి మీరీవారంలో ఏమాత్రముచింతించవలసినపనిలేదు ఈవారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది ద్వితీయార్థంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నప్పటికి మీరీవారాంతానికి ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈవారంలో లాభదాయకమే అవుతాయి. మీరీవారపు ప్రథమార్థంలోతల పెట్టుకున్న కార్యక్రమాలన్నీ తప్పక విజయవంతం కల్గుతాయి. ఉన్నత స్థాయి గల మీ మిత్రుల సహకారం వల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని ఈవార మధ్యంలో నిర్వహించ ప్రయత్నించడం మంచిది. మిగిలిన దినాలు మీకంతగా అనుకూలించక పోవచ్చు అయినప్పటికి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనే ఉండటంవల్ల మీరు మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు. మీఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది. మీ ఆర్థికస్థితి ఈవారంలో మీకుసంతృప్తినీయ గలదిగానేఉంటుందని చెప్పవచ్చు ఈ వారమధ్యంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది మిగిలిన దినాలలో ఖర్చులు అధికంగా ఉన్నా మీరీవారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాల అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ, ఈవార మధ్యంలో మీకు విజయాన్నీ సాధించి పెట్టగల్గుతాయి మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకు తప్పక మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీఅందజేయగల్గుతుంది. మీ బంధు మిత్రులూ మీకుటుంబ మందలి వ్యక్తులూ మీకు తమ సహకారాన్నీ అందజేస్తూ మీ అభివృద్ధికి కారకులు కాగల్గుతారు.

మీ ప్రశ్నకు జవాబులు

1. వి. భాస్కరరావు, హైదరాబాద్:- జనవరి ఆఖరులోగా దొరుకుతుంది.
2. యాలాల కాశీనాథ్ యాదగిరిగుట్ట:- కొన్నాళ్లు రోజుఉదయం దైవప్రార్థన చేయండి. మనశ్శాంతి ఏర్పడుతుంది.
3. ఎస్ నరేశ్, యాదగిరిగుట్ట:-పెండ్లిని గూర్చి తొందరపడం మంచిదికాదు.
4. కొమ్మనవనంతరావు, నిజామాబాద్:- మంచి సంపాదన లభించేవరకూ వివాహం విషయంలో నిర్లిప్తంగా ఉండాలి.
5. కె. లక్ష్మీరాంబాయి. హైదరాబాద్;- ఎం. ఎ. పూర్తిచేసి ఉద్యోగం చేయదలుచుకుంటే కొంతకాలం సంతానప్రాప్తిని కోరుకోవద్దు.
6. సి. వి. ఎస్ వరప్రసాదరావు, హైదరాబాద్:-సందేహం అక్కరలేదు.
7. డి. కె. ప్రేమ్‌నాథ్, ఆర్మూర్:-చిన్న పనులే సాధించలేకుంటే ఇక ముందు జీవితం దుర్భరమౌతుంది. సంశయం లేకుండా కృషిచేస్తే ఫలితం శుభమే అవుతుంది
8. కె. శ్రీనివాసులు, హైదరాబాద్:-దేని వల్లమనం సమాజంలో సుఖపడతామో దానికై నిరంతర కృషిచేసూ ఆత్మ విశ్వాసం భగ్నం కాకుండా ఉండేందుకై భగవంతుని ప్రార్థించాలి. ఇతర ఆలోచనలేవీ లాభదాయకం కాదు.
9. ఎ. హనుమంతయ్య, సిద్ధిపేట:-ఉద్యోగంలోచేరి మీసంపాదనద్వారా సంసారాన్ని పోషించుకోగలననే ధైర్యం వచ్చేవరకు పెళ్లికి ఒప్పుకోవద్దు.
10. చిన్నారెడ్డి, పారేపల్లి:- వచ్చే సంవత్సరం అవుతుంది.
11. జి. కమలాకరరావు, వేములవాడ:- మనం అనుకున్నవన్నీ జరిగే వీలుండదు. ఆశయాలకు అనుగుణంగా కృషిచేస్తూ ఫలితంగా ఎది లభ్యమైతే దానినే స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలి.
12. గౌరయ్య, హైదరాబాద్:- జనవరి ఆఖరులోగా దొరకవచ్చు.
13. సి. హెచ్. మల్లయ్య. వేములవాడ:- పాన్‌షాపు లాభదాయకమే అవుతుంది
14. రాజేశ్వరరెడ్డి, బనసవల్లి:- పూర్వపు నమ్మకాలు ఇప్పుడు ప్రయోజనకరం కావటం లేదు. అందువల్ల వాటిని గూర్చి ఎక్కువ ఆలోచించకుండా ఉంచేనే మంచిది
15. సి. శ్రీరాములు,దువ్వల్లి:-ప్రస్తుతంలో పెళ్ళిమాట తలపెట్టకుండా ఉండటం లోనే విజ్ఞత ఉంది.
16. బి. సౌందర్యం, వరంగల్:-విడుదల కావచ్చు.
17. వై బాలరాజ్, నిజాంసాగర్:- పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తన మార్చుకొన గల్గితే కష్టాలు తప్పక తీరిపోతాయి.

బస్సు ఆగింది

(8వ పేజీ తరువాయి)

ఏదండి"...

"లేవండి...త్వరగా...ఊఁక్విక"

"నుగుణమ్మా? లే! లే, విల్లాజ్జీఎత్తుకో"

"మమ్మీ! చెప్పులూడి పోయాయే"

"డాడి పట్టుకొస్తారు:. ముందు నువ్వు పదమ్మా"

"అయ్యా ఆది శేషుగారూ! ఇంకా ఆలోచిస్తారేమిటండీ? పదండి...పదండి"

"ఆగండి... ఆ కండక్టరు ఏదో అడుగు చున్నాడు...అతను రానియ్యండి"

"భలే వారండి...అంతదాకా అందులో మీకు సీట్లు ఉంటాయా!"

"నిజమే అనుకోండి...కానీ"

అదిగో కండెక్టర్ పరుగెత్తుకొస్తున్నాడు వాట్ హాపెండ్ కిండక్టర్?"

"అయ్యా! మీరంతా తొందరపడి దిగకండి ఆ బస్సులో ఖాలీ లేదుట"

"ఫర్వేదు. నిలబడి పోతాం"

"దానిక్కూడా స్థలం లేదండీ"

* * *

"ఏమండీ! విన్నారా అక్కడ మా తమ్ముడు మనకోసం 'బస్టాండ్'లో వేయిటింగ్ చేస్తుంటా డండీ"

"భాధపడకు విజ్జీ! ఇదో హానిమూన్ అనుకో. త్వరభోనే ఇంకో బస్సు వస్తుం దిలే"

* * *

"గురుగారూ! ఇకనైనా మీరు మెల్కోవాలి. పరిస్థితిని పరిశీలించాలి"

"భయపడకు గుర్నాథం! ఆఖరి బస్సు దాకా ఇలాగేప్రయత్నిద్దాం వేటిలోనుసీటు దొరక్కపోతే.. ఈ బస్సునే నెట్టుందాం అందాకా నువ్వు హాయిగా పడుకో"

* * *

"ఆ హహా... ఏం సెలవిచ్చారు!ఏం సెలవిచ్చారు! మన తెలుగు దేశం పేరు నిలపారు! హా...హా...

"హాయ్"

"ఎవరీ! బాబ్బా! అంతనాఖర్మ"

"రామచంద్ర ప్రభూ ఇదేమి పరీక్ష నాయనా"

"విచారించకండి ఆ శ్రీమన్నారాయణుడు వస్తూనే ఉండాలి. అలవైకుంఠపురంబులిడి వస్తూనేఉండాలి.



విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, పీపుల మీద రాయచ్చు. ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏవంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:

1 

బయట-చర్మం మీద

2. 

లోపల-ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది, హాయినిస్తుంది.
2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చిన ప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి. ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని తగ్గాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక

సత్వరం, మంచిఫలితం కోసం, తగినంత విక్స్ వేపొరబ్ రాయండి....అంటే 18. గ్రా. సీసా. పిల్లలకు 7.8 సార్లు వస్తుంది; పెద్దలకు 3.4 సార్లు.

బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, పీపు మీద విక్స్ వేపొరబ్ బాగా దుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



12. గ్రాముల పెద్దడబ్బా

విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం

3866

సరిక్రొత్త రికార్డు స్థాపించిన పాప

అనూ అయిదో నెలలోనే కూచునేవాడు. తొమ్మిదో నెలలో, వాడి బరువు పుట్టినప్పటి బరువుకు మూడింత లయింది. ఆ ముద్దుల మురిపాల పాపను తల్లులు తిరిగి తిరిగి మరిమరీ చూసేవారు. అతని దృఢతరమైన ఆరోగ్యానికి అంతరార్థం అతను తీసుకునే ప్రత్యేకమైన పాపల ఆహారమే.

ప్రవేశపెట్టిన రెండు సంవత్సరాలలోనే, అధికాధికంగా అమ్మబడుతున్న పాపల ఆహారం కావటంలో అన్ని రికార్డులను అధిగమించింది అమూల్‌స్ప్రే ప్రత్యేక పోషణనిచ్చే నిమిత్తం, ప్రత్యేక సూత్రానుసారం, ప్రత్యేకమైన స్ప్రే డ్రైయింగు పద్ధతిద్వారా అది తయారుచేయబడుతున్నది, ప్రత్యేకతగల మీ పాపకోసం. తేలికగా జీర్ణంకాగల అమూల్‌స్ప్రే పాపలకు సంతులిత పోషణ సమకూర్చుతుంది. ముఖ్యావశ్యకమైన విటమిన్లు, ఖనిజములు, మానసికంగా శారీరకంగా మంచి పెరుగుదలకోసం ఎక్కువగా మేలురకం ప్రోటీను లభింపజేస్తుంది.

సరిక్రొత్త రికార్డు స్థాపించిన పాపల ఆహారం

అమూల్‌స్ప్రే

తల్లిపాలకు అద్భుతమైన మారుపేరు

ASP/AS-11(A)



లంసా

వాకొలెట్ టీ

* * *

లాసా

స్పెషల్ టీ

* * *

ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి మళ్లీ పదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం

మొజంజాహీ మార్కెట్, హైదరాబాద్

35సం॥ అనుభవం

నరి బీజము బుడ్డలు బీజకుళ్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

పురుషులకు: రాండ్ కో అనుపత్రి

గౌరిగూడ సంయ బస్ డిపో ఎదురుగ, బాగ్ లింగంపల్లి రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 39544